(19)

# సుడిగాలిలోని దీపం

రచన:
శ్రీమతి ఆర్. వసంత

రహీం కారును తోలుతూ వున్నాడు. గోపీబాబు ముందు సీటులో కూర్చొని బాధతో ఏమీ మాట్లాడకుండా, మౌనంగా వుండసాగాడు. రాధాదేవి ఆఫీసులోని ఆప్యాయత, మిగతవాళ్ళు తనపై చూపే ప్రేమాభిమానాలకు, అటు రవిబావ, మామయ్య బాగోగులను చూడాలని ఆత్రుత. ఎటూ ఎవరికి ఏమీ బదులు చెప్పలేక పోసాగింది పాపం. ఏదేదో ఆలోచించుకొంటూ వుండసాగింది.

ఇంతలో డ్రైవర్ రహీం సడన్‌గా బ్రేక్ వేసి, కారును నిలిపాడు. రాధాదేవి ఆత్రంగా "ఏమిటి రహీం ... ఏమయింది?" అన్నది.

రహీం ఒకచేత్తో గుండెను పట్టుకొని బాధతో "గుండె నొప్పిగా వుందమ్మా!" అని అన్నాడు.

రాధాదేవికి ఏమి చేయాలో తెలియక పోయింది. ప్లాస్క్‌లో చూచింది. కాళీగా వుంది. వెంటనే డోరు తెరచుకొని ఎదురుగా వుండే కిల్లీకొట్టుకు వెళ్ళి సోడా తీసుకవచ్చి అందిస్తూ "రహీం! యీ సోడా త్రాగు - తగ్గుతుంది" అన్నది.

రహీం మెల్లగా త్రాగుతూ వుండగా, గోపీబాబు బాధగా "మీరు లేని యీ ప్రాణాలు ఎందుకు? వెళ్ళిపోతే బాగుండు!" అని అనసాగాడు.

రాధాదేవి "బాబూ! అన్నీ తెలిసిన నీవూ యిలా యిలా అంటూవా? నన్ను ఎందుకు అర్థం చేసుకోరు?" అన్నది.

కాళీ సీసా కిల్లీవానికి అందించి వచ్చింది. 10 నిముషాలు తర్వాత "ఏమి ఇప్పుడైనా తగ్గిందా?" అన్నది.

రహీం లేదని చేత్తో గుండె పట్టుకొని అన్నాడు.

రాధాదేవి "బాబూ! నీవు వెనుక కూర్చో - నేను డ్రైవ్ చేస్తాను," అని తాను డ్రైవరుసీటులో కూర్చొని కారును స్టార్ట్ చేసింది.

రహీం ప్రక్కన కూర్చున్నాడు. గోపీబాబు యంత్రం లాగా వెనుక కూర్చున్నాడు, రహీం రాధాదేవి కారు నడపడం యిదే మొదటిసారిగా చూడసాగాడు.

రాధాదేవి "రహీం! నాకు తెలిసి నీకు గుండెనొప్పి రావడం యిది రెండవసారి. ఎవరైనా డాక్టరుకు చూపించావా?" అన్నది.

"లేదు, అమ్మగారూ!"

రాధాదేవి టైం చూసుకొన్నది. సాయంత్రం 7-30 గం॥లు కావస్తుంది. "సరే - డాక్టరు దగ్గరకు వెళ్ళి, తర్వాత యింటికి పోదాం!" అన్నది.

రాధాదేవి తన కారును దుర్గా నర్సింగ్ హోమ్ దగ్గర ఆపింది. చెరోప్రక్కన రహీంను పట్టుకొని, మెల్లగా నడిపించుకొంటూ డాక్టరు గదికి తీసుకవెళ్లారు. రాధాదేవిని చూచి డాక్టరు సి. వి. రావు "రండి, రాధాదేవిగారూ.... రండి!" అని స్వాగతం పలికాడు.

రాధాదేవి రహీంను చూపిస్తూ "డాక్టర్! వీరికి నాకు తెలిసి రెండు పర్యాయాలు గుండెనొప్పి కలిగింది. ఇంతకు ముందు ఎన్ని సార్లు వచ్చిందో నాకు తెలియదు. దయచేసి వీరిని పరీక్షించండి!" అన్నది.

---

(64-వ పేజీ తరువాయి)

కనుక ఈ విషయములన్నీ తేలేవరకూ, ఈ పంచాయతీ ఇతర వ్యవహారాలగురించికూడా, పై అధికారులు వచ్చి విచారణ చేసేవరకూ ఈ వేలం కార్యక్రమములు నిలుపుదల చేయించవలసినదిగా మీ ఘనతనుగూర్చి మిక్కిలిగా కోరడమైనది. చిత్తగించగలరు.

ఇట్లు, తమ విధేయులు,

రంగాపురం గ్రామ పంచాయతీ ప్రజలు.

విజ్ఞప్తిపత్రం చదవడం పూర్తయింది. ప్రెసిడెంటు గారికి ముచ్చెమటలు పోసుకొచ్చాయి. దరఖాస్తుని అటూ ఇటు తిప్పి చూసాడు. మూడువందల యాభై సంతకాలు! ప్రజానీకంకేసి నీరసంగా చూశాడు. ఎవరూ ఆయనకు సానుభూతి చూపించేవారుగానీ, సహకరించేవాళ్ళుగాని కనిపించలేదు.

వెంటనే వేలం విషయం నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి, త్వరత్వరగా అక్కడినుంచి నిష్క్రమించాడు పావకాలస్వామి ఉక్రోషంతో.

ప్రజలంతా ఇది తమ ఐక్యతకి ప్రథమ విజయమని, గ్రామచరిత్రలో ఇది నిజంగా ఒక కొత్త మలుపని పొంగిపోతూ, ఉత్సాహంగా బారులుదీరి ఇళ్ళవేపు నడిచారు!



DHARAPURAM ROAD, TIRUPUR - 638604.

డాక్టరు ఎగ్జామిన్ గదిలో తీసుక వెళ్ళమన్నాడు. అలాగే ఇరువురూ రహీంను పట్టుకొని వెళ్ళి పడకమీద పడుకో బెట్టారు.

డాక్టరు "మీరు బయట కూర్చోండి." అని వారిని పంపించి నర్సు, అతను వుంటూ పరీక్షింద సాగారు.

గోపిబాబు, రాధాదేవి గది బయట బెంచిమీద వచ్చి కూర్చున్నారు. బెంచిమీద కూర్చున్నారే గాని ఎవరూ ఏమి మాట్లాడకుండా వుండసాగారు. తన ప్రాణంలో ప్రాణంగా, సర్వస్వం తమ్ముడిలాగ చూచుకొనే గోపిబాబు మాట్లాడ కుండా వుండటం చూచి, బాధగా "ఏమిటి గోపీ! నాతో మాట్లాడటం నీకు యిష్టం లేదా? నా మీద కోపమా?" అన్నది.

ఆ మాటలు వింటూనే గోపికి పొంగివచ్చే దుఃఖాన్ని విలుపుదామన్నాను. ఆగలేక ఏడ్చుకొంటూ రాధాదేవి ఒడిలో ముఖం వుంచి ఏడ్వసాగాడు. అతవలా ఏడుస్తూ వుంటే రాధాదేవికి కండ్లనుండి జల జలమని ప్రవాహమై తన్నీళ్ళు రాసాగింది.

గోపి తల నిమురుతూ "గోపీ! నాకు తమ్ముడు గానీ, అన్న గానీ లేరు. నా తల్లిదండ్రులు తోబుట్టువులతో బ్రతక కూడదని, నన్ను కని కన్ను మూశారు. నీవే నా అన్నగా, తమ్ముడిగా, అంతా సర్వస్వంగా చూస్తున్నాను. అలా.... అలాంటి నీవు నాతో మాట్లాడకుండా వుంటే, నా గుండె పగిలిపోయే విధంగా వుంది." అని చెప్పలేక పోయింది.

గోపి బాధతో "అలా అనకు, అక్కా! నాకు మాత్రం ఎవరున్నారు? నా తల్లి ఎలా వుంటుందో నాకు తెలియదు. నా అనేవాళ్ళు లేనివాణ్ణి. అలాంటి మిమ్మల్ని వదలుకోవా లంటే నాలో బాధ ఆవరించి ఎందుకు భగవంతుడు మనకు ఈ ప్రేమానురాగాలు యిచ్చి పరీక్షిస్తున్నాడో తెలియకుండా వుంది!" అన్నాడు.

"ఎక్కడకు వెళతాను, గోపీ! నీవూ, గౌరి నా రెండు కళ్ళు. మిమ్మల్ని అప్పుడప్పుడు మా వూరికి పిలుచు కుంటాను" అన్నది.

ఇంతలో డాక్టరు రూము నుండి బయటకు రావడంతో రాధాదేవి వెనుక వెళ్ళుతూ "డాక్టర్! ఏమయింది?" అన్నది.

డాక్టర్ పి. వి. రావు తన సీటులో కూర్చుంటూ, రాధాదేవిని కూర్చోమని చెప్పాడు. గోపిబాబు వారి మధ్యన నిలబడి ఏమి చెప్తారా అని యిరువురూ ఎదురు చూడ సాగారు.

డాక్టరు "కంగారు పడవలసిన దానికి ఏమీ లేదండీ, రాధాదేవిగారూ! అతనికి ఊపిరితిత్తుల దగ్గర గడ్డలాంటిది వుంది. అప్పుడప్పుడు అతనికి బాధగా వుంటుంది. సింపుల్ ఆపరేషన్ చేస్తే నయమై పోతుంది." అన్నాడు.

ఇంతలో రహీం తానే నడచుకొంటూ వారి వద్దకు వచ్చాడు.

"డాక్టర్! యీ ఆపరేషన్ చేసి, రహీంను బాగు చేయండి. ఆ ఖర్చులన్నీ నేను భరిస్తాను. ఎప్పుడు ఆపరేషన్ చేస్తారు? ఎంత ఖర్చవుతుంది?" అని ప్రశ్నలు వర్షం కురిపిస్తూ "రహీం! బాగుగా ఏ కష్టం లేకుండా వుండాలండీ!" అని ప్రాధేయ పూర్వకంగా అన్నది రాధాదేవి.

డాక్టరు "అలాగేనండీ!—! రేపే బెడ్‌లో అడ్మిట్ చేయండి. ఐదవరోజు ఆపరేషన్ చేస్తాను. మరల వారం రోజులు వుండి, తర్వాత యింటికి వెళ్ళవచ్చును. వీటి కంతా మూడు వేలు ఖర్చు కావచ్చును!" అన్నాడు.

రాధాదేవి రహీం వైపు తిరిగి "రహీం.... నీవు రేపే హాస్పిటల్‌లో చేరు. ఆపరేషన్‌కు కావలసిన సదుపాయాలు డాక్టర్ చేస్తారు." అని తన బేగ్ తెరచి చెక్కుబుక్కు తీసి అందులో వ్రాసి, చెక్కు చింపి డాక్టరు దగ్గర యిస్తూ, ఇందులో నాలుగు వేలు వ్రాశాను. మాత్రలు, పండు, మందులు అన్నిటికీ కలిపి ఒక వెయ్యి ఇస్తున్నాను - తీసుకోండి!". అన్నది.

డాక్టరు "అలాగే!" అన్నాడు. "ఇప్పుడు ఇంజెక్షన్ మాత్రలు యిచ్చానండీ! రేపు వచ్చి అడ్మిట్ అయితే చాలునండీ!" అన్నాడు.

రాధాదేవి "వస్తాను, డాక్టర్! డబ్బులు యింకా కావాలంటే ఈ అడ్రసుకు వ్రాయండి. కాని ఆపరేషన్ మాత్రం విలవకండి." అని తన అడ్రసు వ్రాసి యిచ్చి, ముగ్గురూ హాస్పిటల్‌నుంచి బయటకు వచ్చారు.

రహీం కారు నడపుదామని డ్రైవరు తలుపు తెరవగా, రాధాదేవి "వద్దు, రహీం! నేను కారు నడుపుతాను." అని యధాప్రకారంగా బాబు వెనుక సీటులో కూర్చున్నాడు. రహీం రాధాదేవి ప్రక్కన కూర్చున్నాడు.


రాధాదేవి కారు స్టార్ట్ చేసి నడప సాగింది. రహీంకు బాధ కలుగకుండా వుండే విధంగా ఎత్తు-పల్లాల రోడ్డులందు మెల్లగా నడుపుకొంటూ జాగ్రత్తగా నడప సాగింది.


Reliance

Phone: P. P. 34350

WET GRINDERS

IDEAL MACHINES, FOR HOMES - HOTELS - HOSTELS





MFRS:—

Reliance Industries

417, Patel Road : : COIMBATORE-641 009.




రహీం ఆశ్చర్యపోతూ "అమ్మా! మీరు ఎప్పుడైనా కారును నడిపారా?" అన్నాడు.

రాధాదేవి "లేదు, రహీం! లైసెన్సుతో వున్నాను. ఏనాడూ కారు నడిపే అదృష్టం కలుగలేదు. మీకు నేను కారు నడుపుతూ వుండగా. నాకు ఎంతో ఆనందంగా వుంది" అన్నది.

* * *

రాత్రి పది గంటలు కావస్తుంది. ట్రైనుకు యింకా గంటసేపు టైమ్ వుంది. గౌరి కూడా రాధాదేవి, గోపిబాబు కోసం ఎదురు చూడసాగారు. రవి, రాధ యింకా రాలేదని ఎదురు చూడసాగారు. రామయ్య, సీతాలు ఏమీ తెలియక వున్నారు. ఇంతలో వరండా ముందు కారు ఆగడంతో, ఇరువురూ అటు చూశారు. రామయ్య, సీతాలు ఎదురు వెళ్ళారు. కారు నుండి గోపిబాబు, రాధాదేవి, డ్రైవరు రహీం లోనికి రాసాగారు.

రాధాదేవి "బావా! మూటలు అన్నీ సర్దారా?" అని లోనికి రావడం చూచి—

రవి "అన్నీ సిద్ధంగా వుంది. నీవు రావడం ఆలస్యం!" అన్నాడు.

"అన్ని సామానులు కారులో వుంచండి!" అన్నది.

ఆ మాట అనడంతో, గోపిబాబు సామాన్లను కారు దగ్గరకు చేరవేశాడు.

గౌరి, రాధాదేవిని చూచి ఏడుస్తూ వుంటే—రాధ "ఎందుకమ్మా ఏడుస్తావు? నీవు నా ముద్దుల కూతురివి. ఏడవ వచ్చునా? సంక్రాంతి పండక్కి నీవు, తమ్ముడు మా యింటికి వస్తారుగా! ఛ, ఏడవకు!" అని అంటూ వుంటే, గౌరి రాధాదేవిని కౌగలించుకొంటూ—

"అమ్మా! మీరు లేనిది నేను వుండలేను. నన్ను విడిచి వెళ్ళొద్దు!" అని భోరున ఏడ్చింది.

అలా ఏడుస్తూవుంటే గోపికి తానూ ఏడ్వాలనిపించింది. ప్రక్కకు తిరిగి కన్నీళ్ళు తుడుచుకొని మనసును రాయిలాగ చేసుకొన్నాడు.

"అమ్మా....గౌరీ! నిన్ను వదలి ఎక్కడికీ పోను, నీకు యీ తల్లి ఎప్పుడు కావాలని వుంటే - 24 గంటల్లో నీ ఎదుట వుంటాను." అని కన్నీళ్ళు తుడిచి, సమాధాన పరచింది.

దూరంగా వుండే సీతాలు దగ్గరకు వెళ్ళింది రాధ. సీతాలు "అమ్మా! మీలాంటి వారు నా కెక్కడ వుంటారు? మీతోబాటు నన్నూ తీసుక వెళ్ళండి!" అన్నది బాధగా,

ఆ మాటకు రాధాదేవి "అలా అనకు, సీతాలూ! గోపి, గౌరి క్రొత్త పెండ్లి దంపతులు. వారికి నీ సహాయం తప్పక కావాలి. వారిలో నన్ను చూచుకొంటూ, ఇక్కడనే వుండు. ప్రతి నెల నీ జీతం నేను పంపుతాను." అని బేగ్ తెరచి 10 రూపాయలు కట్ట తీసి సీతాలు చేతిలో వుంచింది.

కాని సీతాలు "వద్దమ్మా!" అని వెనుకాడింది.

కాని రాధాదేవి "ఫరవాలేదు వుంచు. నా సంతోషం కోసం తీసుకో!" అని బలవంతాన వుంచింది.

ఇంతలో రహీం "సామాన్లు కారులో వుంచాము." అని తెలిపాడు.

రామయ్య తన్ను వదలి వెళ్ళుతున్న తల్లిని జూచి ఏడ్వ సాగాడు.

రాధాదేవి "ఎందుకు రామయ్యా బాధ పడతావు? బంగారము లాంటి అల్లుడు గౌరిని ఏ కొదవ లేకుండా వుంచుకొంటాడు. వారిని జూచి నీ జీవితాన్ని ధన్యం చేసుకో! నేను అప్పుడప్పుడూ వస్తూ, నా తమ్ముణ్ణి, నా ప్రాణంలో ప్రాణం గౌరిని చూచుకొంటూ వుంటాను." అని సమాధాన పరచింది.

రవివైపు జూచి "ఇక వెళదామా?" అని రవి, రాధ కారు వెనుకసీటులో కూర్చున్నారు.

గౌరి, గోపిబాబు ముందరసీటులో కూర్చొనగానే రహీం కారు నడుపుకొంటూ, మరో పది నిముషాల్లో వాల్తేరు స్టేషన్ దగ్గర ఆపాడు.

రవి, రాధాదేవి స్టేషన్‌లో అడుగు పెట్టగానే, రాఘవరావు జానకి దంపతులు స్వాగతం తెలిపారు. రాధాదేవి టిక్కెట్టు తీసుకుందామని కౌంటరు దగ్గర వెళ్తూ వుంటే రాఘవరావు అడ్డు పడి—

"వద్దమ్మా! మీకు టిక్కెట్లు నేను తీశాను. నీవు టెలిఫోనులో రిజర్వు చేసింది తెలిసి, రెండు టిక్కెట్లూగుంటూరుకు తీశాను."

"అదేమిటి బాబుగారూ! మీరు...." అని అంటూ వుంటే—

జానకి కల్పించుకొని "నీలాంటి మంచివారికి, మేము యీ సహాయం అయినా చేయకూడదా?" అని అంటూ వుంటే—

రాధాదేవి జానకమ్మను కౌగలించుకొని "అలా అనకు, పిన్నీ! తల్లిదండ్రుల తర్వాత మీఆప్యాయత అనురాగంలో వారిని చూశాను. మీ చల్లని నీడలో వుంటూ ఎంతో పొంగిపోయాను." అని బాధగా ఏడ్చింది.

జానకమ్మ "అమ్మా ...రాధా! మీ బాబాయి అంతా చెప్పారు. నీ మనసు ఎరిగిన వారితో, చల్లగా కలకాలం నూరేండ్లు వుండాలి!" అని దీవించింది.

రవికి ఆ దంపతులను చూపి "వీరరాఘవరావ్! వారి భార్య జానకమ్మ. నిజం చెప్పాలంటే బావ వీరిలో అమ్మను, నాన్నను చూచుకొని పొంగిపోయే వాణ్ణి." అన్నది.

జానకమ్మ "ఇది తీసుకోమ్మా!" అని పట్టుచీర, పసుపుకొమ్ములు, తాంబూలము, టెంకాయ అందించింది.

రాధాదేవి "ఇవన్నీ ఎందుకు పిన్నీ?" అన్నది.

జానకమ్మ 'అలా అనకమ్మా! నాకూతురు, అల్లునితో వెడుతూవుంటే సాగనంపున్నట్టే, వుంది. అనడంతో రాధాదేవి, రవి దంపతులకు నమస్కారములుచేసి, తన చీర ఒడిలో ప్రేమతో యిచ్చేవి తీసుకొన్నాడు.

రాఘవరావు 'మీ మనసులు తెలిసినవాణ్ణి చెప్తున్నాను. ఎక్కడవున్నా, ఎలావున్నా కలకాలం చల్లగా వుండాలి. ఇదే నా దీవెనలు' అని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాడు.

అన్నిసామాన్లు రైలుపెట్టెలో ఎక్కించారని రహీం తెలిపాడు. అందరు ఫస్టుక్లాసు కంపార్టుమెంటుదగ్గరకు వెళ్ళారు, రాధాదేవి ఆశ్చర్యంతో చూచింది. ఆఫీసు స్టాఫు వాళ్ళు తమ ప్రియతమ నాయకురాలైన రాధాదేవిని సాగనంపడానికి వచ్చారు. అందరు నమస్కారాలు చేస్తూవుంటే రవిబావతో రాధాదేవికూడ నమస్కారములు చేశారు.

ప్రతిఒక్కరినుండి వీడ్కోలు అందుకొంటూ రాధాదేవి మార్యారావువద్దకు వచ్చింది. సూర్యారావు బాధగా,


ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు
ఆధారపడునవి

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

గర్భపోషణకు సుఖ ప్రసవమునకు

గర్భరక్షక

వేవిళ్ళకు, మలబద్ధకమునకు

మాదీఫల రసాయనం

ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి

సౌభాగ్య శొంఠి

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు - 600 014.

ఏజెంట్లు :
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)
విజయవాడ - సికిందరాబాద్.

'అమ్మా నేనూ మీ తమ్ముడిలాంటివాణ్ణి. నేను ఏమైనా తప్పు....చేసివుంటే....' అని దుఃఖంతో గొంతు పూడ్చుకపోయినందువలన మాట్లాడలేకపోయాడు.

రాధాదేవి ఆప్యాయంతో సూర్యారావును కౌగలించుకొని బాధపడకు తమ్ముడు. నీవు గోపిలాగ నీవు నాకు తమ్ముడివి. నీవలన మంచిదే జరిగింది కాని, నీమీద ఏలాంటి కోపం లేదు. అని కన్నీళ్ళు తుడిచింది.

సూర్యారావు, 'అమ్మా నామీద కోపం లేకుండావుంటె, మీరు, బావగారు మాఎదుట యీ పూలదండలు మార్చుకోండి. ప్లీజ్....అన్నాడు. రాధాదేవి రవి బావవైపు చూచింది. అందులకు రవి ఏమీ బదులుచెప్పకుండా దండ దీసి రాధ మెడలో వేశాడు. రాధకూడా వారి ముచ్చట కోసం దండ రవిమెడలో వేయగా, అందరి సంతోషసూచకంగా కరతాళధ్వనులు మారుమ్రోగింది.

ఆదేసమయంలో నూతనదంపతులతోకూడి గ్రూప్‌గా ఫ్లాష్‌లైటులో ఫోటో తీసుకున్నారు, ఇంతలో రైలు సిగ్నల్ ఇవ్వడంతో రాధాదేవి అందరివద్ద సెలవు తీసుకొని రవితో బండి ఎక్కింది. వెంటనే రైలు కదిలింది. రైలు వారిని వదలి వెళ్ళిపోలేక బరువుతో కదులుతూవుండగా రాధ, రవి 'టాటా' చెపుతూనే వుండిరి. కనుచూపుమేర వరకు వారికి వీడ్కోలు చెపుతూ, తర్వాత బెడ్డులో పసుపు, కుంకుమ, పట్టుచీర వుంచి, దండలు విప్పుతో బాధగా కూర్చొనసాగింది.

రవి, 'రాధ ఎందుకు అలా వున్నావు? అని అవగానే రాధ ఏడ్చుకుంటూ 'ఏం చెప్పమంటారు? ఈ విశాఖపట్నం ఆఫీసులో అందరిని ఒక్కరిగాచేసి మనమంతా ఒకే కుటుంబంవాళ్ళని చెపుతూ నేను వారినుండి యీనాడు వీడిపోవలసవచ్చింది' అని రవి ఒడిలో తలవుంచి బోరున ఏడ్వసాగింది.

వారినందరినీ సొంత తమ్ముడిలాగాను, బాబాయిలాగాను జేర్చి, వారిమనసులో నేను శాశ్వతముగా వుండిపోయాను. నాకూ వారిని విడిచిపోవాలని మనసులేదు. కాని—కాని, వాళ్ళు వెళుతూవుంటే నాలో ఏడుపు కట్టలు త్రెంచుకొని వస్తూవుండడంతో గుండె పగిలేవిధంగా ఏడ్వాలి అని వుంది బావ' అని ఏడ్వడంతో రవికి, రాధకు ఎలా సమాధానపరచాలో తెలియక, తనకు కన్నీళ్ళుతిరిగి నాలుగైదుబొట్లు రాధ తల్లో పడింది.

రవి రాధ తలను ఆప్యాయంగా నిమురుతూ వుండిపోయాడు. రైలు వీరి యిద్దరి బాధలను తెలిసికొన్నదై తన వేగాన్ని ఎక్కువచేసి పరుగెత్తసాగింది.

(అయిపోయింది.)